# పలుకు బంగారం

పెళ్ళైన కొత్తరోజులవి. దసరాలకు అల్లుడుగారిని రప్పించారు. ఆయన తత్వం ఇంకా ఎవరికీ అంతగా బోధ పడ లేదు. ఆయన వచ్చారన్నమాటేగాని మా వాళ్ళతో ఏమైనా మాట్లాడితేగా? బెల్లం కొట్టినరాయిలా కూర్చునేవారు. అక్కడికీ మావాళ్ళు పలకరించి చూశారు. ఊ - హు - పలికితేగా! మావాళ్ళతో మాట్లాడటం సిగ్గో? లేక అయిష్టమో. ఏదీ తెలియదాయెను! మొహం ఎప్పుడూ అదోలా పెట్టుకుని వుండే వారు. ఆయనతత్వంచూసి నాతో సరిగా కాపరం చేస్తారో చెయ్యరో అని మా పెద్దమ్మ బెంగ.

ఆయన లేకుండా చూసి మావాళ్ళంతా ఒకటే గుసగుసలు మొదలెట్టారు. పొరుగింటి పుల్లమ్మ ఇరుగింటివెంకమ్మకూడా మావారి తత్వానికి విస్తుబోతూ "మాకు డబ్భయ్యో పదిదాటిందిగాని, ఇల్లాంటి అల్లుళ్ళను ఎక్కడా చూడలేదే అమ్మా" అంటూ మా అమ్మదగ్గర ప్రారంభించారు. నాకు వళ్లు మండిపోయింది. వూళ్లోకికూడా ఈవిషయం ప్రాకింది. నీళ్లబావులదగ్గర, నీలాటిరేవు ల్లోనూ అమ్మలక్కలుచేరి మావార్ని గురించి చెప్పుకుంటూ అందరూ దవడలు నొక్కు కునేవాళే!

వాళ్లనుకున్నంత విపరీతం ఆయనలో నాకు కనిపించలేదుకాని, అందరూ విప రీతంగా చెప్పుకుంటూంటేమాత్రం కాబోలు అనుకోక తప్పిందికాదు. లోకులమాటలు వింటూంటే నాకు చాలా అభిమానం వేసేది. అయినా మావారివిషయం వాళ్లకెందుకో? వాళ్ల నోళ్లు కట్టటం ఎలాగా? ఎదురింటి రమణమ్మ మొగుడు వట్టిపోకిరి. ఆడది కని పిస్తేచాలు వెర్రిచూపులు చూస్తాడు. అల్లాంటి వాణ్ణి అందరూ ఘనంగా చెప్పుకుంటు న్నారే! మరి మా ఆయన్ని ఎందుకు చెప్ప రు? మాఆయనకూడా ఆడవాళ్ళను అల్లా వెర్రిచూపులు చూస్తే ఘనంగా చెప్పుకుంటా రేమో ననిపించింది.

ఆవేళ భోజనాలు అయాక మావాళ్లంతా వాకిట్లో కూర్చుని పిచ్చాపాటీ వేశారు. అప్పుడు మావారు లేరు. నేను గదిలో కూర్చుని ఏమిటో వెర్రిమొర్రి ఆలో చనలు ఆలోచిస్తున్నాను. మా పెద్దమ్మ సన్నసన్నగా కంఠం నొక్కుకుంటూ అన్నమాటలు వినపడ్డాయి. "కొంపదీసి అల్లుడు వెర్రివాడుకాడుగదా? మాటా మంతీ లేకుండా ముంగిలా మూతి ముడుచుకుని కూర్చుంటాడు, పలకరిస్తే పలకడాయెను! అల్లుళ్ళను ఇంతమందిని చూశాంగాని ఇలాటివాణ్ణి ఎక్కడా చూడ లేదమ్మా; ఇదేమి చిత్రమో గాని!"

## పి. సూర్యకాంతం

"ఒకవేళ మాట్లాడితే నత్తి వస్తుందేమో అతనికి! అందుచేతే మాట్లాడకుండా వుంటు న్నాడు పిన్నీ!" అంటూ మా పెద్దక్క ప్రారంభించింది. అంతలో మా అమ్మమ్మ అటకాయించింది. "అవేమీ కాదర్రా! కార్యం అయితే అన్ని బిడియాలూ వదులు తాయి. చచ్చి స్వర్గాన వున్నారు; మా ఆయన పెళ్లైనకొత్తలో ఇలాగే వుండేవారు. కార్యం అయాక అన్ని తంతులూ తగ్గాయ్" అంది.

"ఏమోనండీ! దాని తలరాత ఎలా వుందో, నేను ఈ సంబంధం వద్దు మొర్రో అని మీ అబ్బాయితో ఎంతో పోరాను. ఆయన వింటేగా? డబ్బున్నవాడని, పిల్ల సుఖపడుతుందని, చూస్తూ చూస్తూ దాని గొంతుక కోశారు. నే నేమన్నా అంటే నామీద చర్రున లేస్తారు. నే నేగా లోకువ! అయినా ఎవరి కర్మకు ఎవరు కర్తలూ" అంది మా అమ్మ.

ఈమాటలు వినేసరికి నాకు ఎంతో అ మానం వచ్చింది. గుండెలు ఝల్లుమన్నాయ్! ఎందుకో ఉడుకుమోతుతనం వచ్చింది. ఆయన ఎదురుగాపోయి నిలదీసి 'మీరు ఇల్లాంటివారనుకోలేదని అడిగేద్దామా అని పించింది. కానీ కొత్తగా పెళ్లయింది. ఎక్కడైనా మొగుడుతో వాదులాడతారా? అని మళ్లీ సిగ్గుపడ్డా. ఏం చెయ్యటానికీ తోచలేదు. అస్తమానం ఇదేఆలోచన - మా వారు ఇంత కర్కశహృదయులైతే వీరితో ఎల్లా కాపరం చేయటం? పెద్ద బెంగపట్టు కుంది.

మా అమ్మ వాళ్లు ఇంకా సోది ఆప లేదు. ఆయన వచ్చే వేళకూడా అయింది. ఆసోది మానమని చెప్పాలనిపించింది. కాని చచ్చేసిగ్గు, ఎల్లా అనను? నేను అనుకు న్నట్టే ఆయన వచ్చారు. మావాళ్ళంతా ఎక్కడివాళ్ళక్కడ పికాపికలయ్యారు! అందులోనూ మా అక్కకి ఆయనంటే చెడ్డ సిగ్గు. ఉత్తప్పుడు వాగమంటే నోటికేమీ అడ్డులేదు గానీ వట్టి పిరికిది. చాటునుండి హేళనలు చెయ్యమంటే మాత్రం లెఖ్క లేదు.

మావారిమీద చెప్పలేనంత ఆగ్రహం కలిగింది. ఏమైనాసరే, ఆరు మూడైనా మూడు ఆరైనా, ఆరూ మూడూ తొమ్మి దయినా, వారిని 'మీసంగతేమిటి'ని అడి గేయాలనుకున్నాను. అయితే ఎప్పు డడ గటం? ఎప్పుడేమిటి? ఎవరూ లేకుండా చూసి ఆయన వంటరిగా వుండగా అడిగేద్దా మనుకొన్నాను. లేకపోతే అత్తవారితో గాని, కట్టుకున్న పెళ్ళాంతో గాని సరిగా మాట్లాడక ఏమిటి పెంకితనం?

మా వాళ్ళతో మాట్లాడటం ఇష్టం లేక పోతే నాతో మాట్లాడవచ్చుగా? అదేనా లేదే పిచ్చిబ్రాహ్మడికి! అయ్యయ్యో నా ఖర్మంకొద్దీ దొరికారో దేవుడా, అనుకు న్నాను.

సాయంత్రం ఆరు గంటలైంది. మావాళ్లు

ఇంటి పనుల్లో మునిగి ఉన్నారు. ఆయన గారు పెరట్లో కుర్చీ వేసుకుని ఏదో పుస్తకం చదువుకుంటున్నారు. అదే సమయ మను కున్నా. అడుగులో అడుగు వేసుకుంటూ వారి వెనకాలకు వెళ్లా. ముచ్చెమటలూ పోశాయి. నోట మాట రాలేదు. కడుపులో దుఃఖం కూడా ఆగడం లేదు. బలవంతంమీద "మీరు...మీరు......" అన్నాను. అంతకన్నా ఏమీ అనలేకపోయాను. ఏడుపు ఆగలేదు. గట్టిగా ఏడిస్తే అమ్మావాళ్లు వింటారని, నోట్లో పమిటచెంగు కుక్కుకుని నా గదిలోకి పారిపోయాను. వారిమీద కోప మంతా పోయేదాకా బాగా యేడ్చేశాను. అర్ధగంటకల్లా కొంత బాధ తగ్గింది. కాని అవమానం హెచ్చింది. ఆయన్ని "మీరు"





# నేను రాత్రంతా నాట్యం చేసియుండవచ్చును...

నాట్యము ముగిసినతరువాత కోలాహలం వినగానే ఆనంద పరవశురాలనయ్యాను. చప్పట్లు, హర్షధ్వానులుగా మారినపుడు నేను రాత్రంతా నాట్యం చేస్తూయుండియుండవచ్చును. పరిశీలకులు నాకు ప్రథమ బహుమతిని నిర్ణయించినపుడు పరమానందం కలిగింది. బంగారు పతకాన్ని తీసుకోడానికి మళ్లీ స్టేజిమీద కొచ్చాను. ముందుగా నన్నభినందించినవారు నా గురువుగారు. సగర్వంగా మా అమ్మతో ఇలా అన్నారు: "రెండేళ్ల క్రితం నేను నాట్యం నేర్పుట ప్రారంభించినపుడు బక్కగావున్న అమ్మాయే ఈమె అని యెవరు గుర్తించ గలరు." మా అమ్మకు మాట రాలేదు; ఉప్పొంగిపోయింది.

మా గురువుగారన్నది వాస్తవమే. రెండేళ్ల క్రితం నాకు అలసిపోకుండా పావుగంట నాట్యంచేసే శక్తి వుండేది కాదు. మా అమ్మ డాక్టరును సహితం అడిగింది. బాగా పరీక్షించి యేమి చింతించ నక్కరలేదన్నారాయన. "ఈమెకు సరియైన నియమిత భోజనం కావాలి. అంటే. విటమిన్లు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, లోహాదులు మరీ ముఖ్యమైన కొవ్వుపదార్థములు కలసిన ఆహారము. శుద్ధమైన తాజా క్రొవ్వుపదార్థము మన ఆహారంలో ముఖ్య భాగము. ఎందుకంటే రోజూ మనకు కావలసిన శక్తినిచ్చుటకు అది ఉపకరిస్తుంది." అని ఆయన చెప్పారు.

మర్నాడే మా అమ్మ మా కాతా దుకాణాదారునివద్దకు వెళ్లి 'అసలైన మంచి వంట క్రొవ్వుపదార్థము కావాలి' అని అన్నది. ఆతడు తక్షణం ఒక డాల్డా వనస్పతి డబ్బాను తీసి 'దీనికంటె మంచిది మరేదియు లేదు' అని అన్నాడు. మా అమ్మ డాల్డాతో వండిన ఆహారమును వడ్డించినప్పటినుండి నాకు ఎప్పటి ఆకలి కలిగింది. ఎందుకంటే డాల్డా వనస్పతి ప్రతి ప్రదార్థమునుండి సహజ రుచిని కలిగిస్తుంది. త్వరలోనే నాకు అలసట పోయింది. కొద్దికాలంలోనే మూడు గంటలసేపు సాధకం చేస్తుండేదాన్ని. శక్తినిచ్చుటకు డాల్డా వనస్పతిని మించింది లేదు. ఇప్పుడు డాల్డాలో విటమినులు ఏ, డి యున్నవి. గాలి చొరవకుండ సీలుచేయబడిన డబ్బాలో అది యెల్లప్పుడు క్రొత్తగాను, శుద్ధముగాను, ఆరోగ్యకరముగాను నుండునని మీరు దృఢంగా నమ్మవచ్చును. దీనివలన ఖర్చు తక్కువకూడ. మీ కుటుంబానికి డాల్డా వనస్పతిని వాడుటకు యెందుకు మొదలుపెట్టగూడదు? ఇవ్వాళే ఒక డబ్బాను తీసుకొనండి!

శరీరమును నిర్మించే ఆహారముల ప్రాముఖ్యత
ఉచిత సలహాకు ఇవ్వాళే క్రింది
అడ్రసుకు వ్రాయండి:
ది డాల్డా అడ్వైసరీ సర్వీస్
పోస్టు బాక్సు నంబరు 353, బొంబాయి 1




చెట్టుతోనున్న
డబ్బాకై చూడండి

10 పౌనులు, 5 పౌనులు, 2 పౌనులు మరియు 1 పౌను డబ్బాలలో దొరకుచున్నది

## డాల్డా వనస్పతి

వంటకు దివ్యమైనది — ఖర్చు తక్కువ

HVM. 216-X52 TL